టాప్ న్యూస్


## సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు



- కీలక అంశాలపై వాడీవేడి చర్చకు ఛాన్స్
- 22ఏ భూ వివాదాలు, పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనలపై ప్రతిపక్షం ఫోకస్

02

## కేబినెట్‌లో మార్పులు అవసరం



- మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాట్ కామెంట్స్
- కాంగ్రెస్ పార్టీలో వర్గపోరును అరికట్టి, క్రమశిక్షణ పెంచాలని సూచన
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అడ్డంకులు సృష్టించవద్దని హితవు

02

## ఎథిక్స్ కమిటీ మీటింగ్‌లో కౌశిక్ రెడ్డి వ్యవహారంపై వాడీవేడిగా చర్చ



వచ్చేవారం మరోసారి భేటీ

02

### ఢిల్లీలో ఎడతెగని వ్యూహాలు

కేంద్ర మంత్రివర్గ విస్తరణ అదిగో ఇదిగో అంటూ ప్రచారం జరుగుతోంది. పార్లమెంట్ ప్రొరోగ్ చేయలేదు. టీఎంసీ, శివసేన యుబిటిలను ,చీల్చినా, మెజారిటీ ఉన్నా కేంద్రప్రభుత్వం మునుపటి దూకుడు ప్రదర్శించడం లేదు. మోదీ షా ద్వయానికి ఏదో అపనమ్మకం.. తర్జనభర్జన. నీట్ పరీక్షపై దేశవ్యాప్త నిరసనలు, ధర్మేంద్రప్రధాన్ రాజీనామా తర్వాత కేంద్రం బలం.. ధైర్యంపై అపనమ్మకాలు మొదలయ్యాయి. తాజాగా ఇండియా టుడే విడుదల చేసిన మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేలోనూ జనవరితో పోలిస్తే ఆరుమాసాల్లో దేశవ్యాప్తంగా 26 స్థానాలు తగ్గాయి. అదే సమయంలో ఆ స్థానాలన్నీ కాంగ్రెస్ కు పెరిగాయి. అసలైన ప్రమాదం ఏంటంటే.. ఉత్తరప్రదేశ్ లో బిజెపి కంటే ఇండి కూటమికి ఎక్కువగా లోక్ సభ సీట్లు వస్తాయని పేర్కొనడం. పాపులారిటీలో యోగి ఆదిత్యనాథ్ కు, అఖిలేష్ యాదవ్ కు పెద్దగా వ్యత్యాసం లేకపోవడం. జనవరిఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఉత్తరప్రదేశ్ లో ఇపుడే ఇలాంటి పరిస్థితి ఉండడం కేంద్రానికి ప్రమాద సంకేతం కాకుండా ఎలా ఉంటుంది? యూపీ మూడ్ మారుతోందా? ఢిల్లీలో ఎర్రకోట ప్రసంగం.. ఇటీవల కాలంలో కేంద్రప్రభుత్వ తడబాట్లు.. ఢిల్లీ మే కుచ్ కుచ్ హోతా హై అనే భావన ఏర్పడుతోంది.

04



తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్, మహా పత్రిక సీఈవో, జర్నలిస్ట్ **కంది రామచంద్రారెడ్డి** వీకెండ్ అనాలసిస్

Follow: @ANNTELUGU

30-08-2026

ANN తెలుగు

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 235 పేజీలు-08 వెల-రూ.1

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

# స్పీకర్‌గా అడ్లూరి?

## మంత్రిగా ప్రసాద్ కుమార్?



- మహిళా నేతకు డిప్యూటీ స్పీకర్ ?
- సెప్టెంబర్ 6న ముహూర్తం ఉండే ఛాన్స్

- కేబినెట్లోకి మహేష్ గౌడ్, సుదర్శన్ రెడ్డి
- కీలక శాఖల్లో మార్పుల ప్రచారం
- రెవెన్యూ, ఆర్థిక, ఇరిగేషన్ శాఖల్లో మార్పులకు ఛాన్స్
- కొత్తగా కేబినెట్ లోకి ఆరుగురు.. నలుగురు ఔట్
- తొలగించిన నేతలకు పార్టీ బాధ్యతలు.. కాంగ్రెస్ వర్గాల్లో చర్చ

**హైదరాబాద్, మహా :** తెలంగాణ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు రంగం సిద్ధమైంది. సెప్టెంబర్ 7 నుండి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానుండగా, అంతకుముందు రోజే క్యాబినెట్ పునరవ్యవస్థీకరణ జరిగే అవకాశాలున్నాయని తెలుస్తోంది. మంత్రి కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ లతో పాటు మరో ఇద్దరు మంత్రులను కూడా తప్పించి పార్టీ బాధ్యతలు అప్పగించవచ్చని తెలుస్తోంది. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ల పేర్లు ఈ జాబితాలో వినబడుతున్నాయి. ప్రస్తుతం కేబినెట్ లో రెండు ఖాళీలుండగా, నలుగురిని తప్పించడం ద్వారా ఆరు ఖాళీలు ఏర్పడనుండగా.. ఈ దఫా ఆరు ఖాళీలతో పాటు స్పీకర్ , డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ అన్ని పదవులు భర్తీ చేసే అవకాశం కనబడుతోంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కేబినెట్ లోకి తీసుకోవడం డిసైడ్ కాగా, ఆ స్థానంలో అదే సామాజికవర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ కు ఛాన్స్ దక్కవచ్చని చెబుతున్నారు. అడ్లూరి లక్ష్మణ్ పేరును హైకమాండ్ ఈ దిశగా పరిశీలిస్తున్నారని, ఇప్పటికే దీనిపై సంకేతాలిచ్చారని చెబుతున్నారు. ఎమ్మెల్యేల కేసు అంశంలోనూ స్పీకర్ మార్పు అనివార్యమన్న నిర్ణయానికి పార్టీ పెద్దలు వచ్చినట్లు తెలుస్తోంది. డిప్యూటీ స్పీకర్ పదవిని మహిళా నేతకు ఇస్తే ఎలా ఉంటుందని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఆరు నుండి పదిమంది పదవుల్లో మార్పులు చేర్పులు ప్రమోషన్లు, డిమోషన్లు ఉంటాయని పార్టీ వర్గాల్లో వినబడుతోంది.

**జిల్లాల వారీగా..**

దాదాపు అన్ని జిల్లాల్లోనూ మార్పులు, చేర్పులకు ఆస్కారం కనబడుతోంది. నిజామాబాద్ నుండి ఇప్పటివరకు ప్రాతినిధ్యం లేకపోగా, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కు కేబినెట్ బెర్త్ ఖాయమన్న మిగతా 2వ పేజీలో



# చెరువుల రక్షణకు నీటిపారుదల చట్టం

## చిన్ననీటిపారుదల వ్యవస్థ పటిష్టం

- రైతు కమిషన్ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డి
- సీఎం కు కమిషన్ సిఫార్సుల నివేదిక అందజేత

**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలో చిన్న నీటిపారుదల వ్యవస్థను పటిష్ఠం చేసి, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సూచించింది. చిన్న, పెద్ద నీటిపారుదల వనరులను అనుసంధానిస్తూ కమాండ్ ఏరియా ఆధారిత నిర్వహణ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది. ఈ మేరకు కమిషన్ ప్రతినిధి బృందం ఛైర్మన్ ఎం. కోదండరెడ్డి నేతృత్వంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి నివేదిక అందించింది. చెరువులు, చిన్న నీటివనరులను పునరుద్ధరించడం ద్వారా రాష్ట్రంలో నీటి భద్రతను పెంచడంతోపాటు వ్యవసాయాన్ని స్థిరీకరించవచ్చని కమిషన్ నివేదికలో పేర్కొంది. చిన్న నీటిపారుదల వ్యవస్థను ఆధునిక సాంకేతికతతో తిరిగి ఏర్పాటు చేయాలని సూచించింది. నీటి లభ్యతకు అనుగుణంగా పంటల సాగును ప్రోత్సహించడం

మిగతా 2వ పేజీలో




## జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికల సమరం

- ఆసియాలోనే అత్యంత ఖరీదైన పోరు
- నేడే ఎన్నిక.. ఓటర్లుగా సీఎంలు, సినీ పారిశ్రామికదిగ్గజాలు

02

## ఎమ్మెల్యే వచ్చే వరకు ఆగలేరా?

### ఇందిరమ్మ టవర్స్ లక్కీ డ్రాపై దానం ఫైర్

- కార్యక్రమం మధ్యలో అలిగి వెళ్లిపోయిన ఎమ్మెల్యే
- ఇండ్లు రానివాళ్ళందరూ నా దగ్గరకు రండి.. గల్లాపట్టి ఇప్పిస్తా



**ఖైరతాబాద్, మహా :** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను వచ్చేలోపే ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారుల ఎంపిక కోసం లక్కీ డ్రా నిర్వహించడంపై మండిపడ్డారు. ఖైరతాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన మిగతా 2వ పేజీలో

## అవమానాలు భరించలేకే బయటకొచ్చా



- జగన్‌కు నమ్మకద్రోహం చేయలేదు.
- ఇప్పుడు వైసీపీలో నంబర్–2 జగన్, నంబర్–1 సజ్జల.
- మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి

03

## నేపాల్ ఆకస్మిక వరదలు

- 600 దాటిన మృతుల సంఖ్య
- 2400మంది గల్లంతు
- శవాల ఫొటోల వద్ద కుటుంబాల రోదనలు



02

## చెక్కుచెదరని కూటమి బలం..

- ఏపీలో 20 ఎంపీ స్థానాలు పదిలం.
- 27వ నెలలోనూ కూటమికే మొగ్గు.

తగ్గినా తిరుగులేని ఆధిక్యం.
టీడీపీ, జనసేన గ్రాఫ్ సేఫ్.
బీజేపీకే ఆ ఒక్క సీటు గండి.
వైసీపీ ఆశలపై నీళ్లు చల్లిన 'సీ ఓటర్' సర్వే!



03



# ఎమ్మెల్యే వచ్చే వరకు ఆగలేరా?

( మొదటి పేజీ తరువాయి )

ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారుల ఎంపిక కోసం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కొమరం భీమ్ ఆదివాసీ భవన్‌లో లక్కీ డ్రా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అయితే తాను వచ్చేలోపే లక్కీ డ్రా కార్యక్రమం ప్రారంభించడంతో ఎమ్మెల్యే వచ్చే వరకు ఆగకుండా డ్రా ఎలా ప్రారంభిస్తారు? మీకు ప్రోటోకాల్ తెలియదా? అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కార్యక్రమం మధ్యలోనే అలిగి వెళ్లిపోయారు. అధికారులు మర్యాదగా వ్యవహరించాలని మీ ఇష్టం వచ్చినట్లు చేసుకుంటామంటే మరి ఎమ్మెల్యేలం ఉండి ఎందుకు అని దానం ప్రశ్నించారు. అధికారులకు ఎమ్మెల్యే అంటే భయం లేకుండా అయిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లక్కీడ్రాలో ఇండ్లు రాని వారంతా తన వద్దకు రావాలని గల్లా పట్టి అందరికీ ఇండ్లు ఇప్పిస్తానంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ప్రోటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# స్పీకర్‌గా అడ్లూరి?

( మొదటి పేజీ తరువాయి )

చర్చ జరుగుతోంది. అదే జరిగితే కరీంనగర్ నుండి పొన్నం ప్రభాకర్ కు పార్టీ బాధ్యతలు, లేదా ఏఐసీసీ కార్యదర్శి ఇవ్వవచ్చని చెబుతున్నారు. అయితే ఈ మార్పు జరుగుతుందా లేదా చూడాలి. మరోవైపు పి.సుదర్శన్ రెడ్డిని కేబినెట్ లోకి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి బలంగా భావిస్తున్నారు. అదే జరిగితే నిజామాబాద్ కు ఒకేసారి రెండు బెర్త్ లు దక్కవచ్చు.

కరీంనగర్ నుండి మున్నూరుకాపు కోటాలో ఆది శ్రీనివాస్ కు దాదాపు ఖాయంగా కనబడుతోంది. దానం నాగేందర్ ఆశపడ్డా సాంకేతిక అంశాలు ఆయనకు ఇబ్బందిగా మారాయి.

వరంగల్ జిల్లా నుండి కొండా సురేఖను తప్పిస్తే ఆ స్థానంలో బంజారా నేతకు ఛాన్స్ లభించే అవకాశం ఉందని, యశస్వినిరెడ్డికి ఛాన్స్ దక్కినా ఆశ్చర్యంలేదని చెబుతున్నారు.

నల్లగొండ జిల్లా నుండి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గట్టిగా డిమాండ్ చేస్తుండగా, వెంకటరెడ్డికి ఏఐసీసీలో కీలక పదవినిచ్చి రాజగోపాల్ రెడ్డికి ఛాన్స్ ఇచ్చే అవకాశముందని అంటున్నారు.

రంగారెడ్డి జిల్లా కోటాలో వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం



ప్రసాద్ కుమార్ కు కేబినెట్ బెర్త్ దక్కే అవకాశముండగా, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గట్టిగా ఆశిస్తున్నారు. నల్లగొండలో మార్పు జరగకుంటే మల్ రెడ్డి లక్కీఛాన్స్ తగలవచ్చు.

యాదవ సామాజికవర్గం నుండి బీర్ల ఐలయ్య, నవీన్ యాదవ్ పేర్లు వినబడుతుండగా, బంజారా సామాజికవర్గం నుండి రామచంద్రునాయక్, బాలూనాయక్ పేర్లు వినబడుతున్నాయి. ఏ వర్గం నుండి ఎవరికి అవకాశం లభిస్తుందో చూడాలి.

**ఎమ్మెల్సీలకు స్థానం ఉంటుందా?**

ఎమ్మెల్సీలకు స్థానం ఉంటే తన పేరు కూడా పరిశీలించాలని గుత్తా సుఖేందర్ రెడ్డి కోరుతున్నట్లు తెలుస్తోంది. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మరో ఎమ్మెల్సీ విజయశాంతి పేర్లు కూడా ఈ రేసులో వినబడుతున్నాయి. ఎమ్మెల్సీలకు స్థానం ఉంటే పోటీలో మరికొందరు నేతలున్నారు. హైకమాండ్ ఏ అంశాలను పరిగణనలోకి తీసుకుని విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందో చూడాలి.

**శాఖల్లో భారీ మార్పులు**

మంత్రుల శాఖల్లో భారీ మార్పులు జరగనున్నాయి. ప్రధాన శాఖల్లో మార్పులు ఖాయమని అంటున్నారు. ప్రధానంగా ఆర్థిక, రెవెన్యూ, ఇరిగేషన్ వంటి శాఖల్లో మార్పులు ఖాయమని చెబుతున్నారు. మంత్రి తుమ్మలకు శాఖల పరంగా ప్రమోషన్ దక్కవచ్చని చెబుతున్నారు. విస్తరణలో విద్యాశాఖను ముఖ్యమంత్రి వేరేవారికి కేటాయించే అవకాశాలున్నాయి. మొత్తంగా 2028 డిసెంబర్ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్తరణను వ్యూహాత్మకంగా చేపట్టే అవకాశాలున్నాయి.

# కేబినెట్‌లో మార్పులు అవసరం

- మండలి ఛైర్మన్ కామెంట్స్
- కాంగ్రెస్ పార్టీలో వర్గపోరును అరికట్టి, క్రమశిక్షణ పెంచాలని సూచన
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అడ్డంకులు సృష్టించవద్దని హితవు

**హైదరాబాద్, మహా :** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో మార్పులు చేపట్టాల్సిన అవసరం ఉందని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కేబినెట్ పునర్వ్యవస్థీకరణ ద్వారా ప్రభుత్వం పనితీరులో నూతనోత్తేజం వస్తుందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలను అరికట్టి, క్రమశిక్షణను కఠినంగా అమలు చేయాలని సూచించారు. ప్రస్తుతం రాజకీయ పార్టీలలో క్రమశిక్షణ కొరవడిందని గుత్తా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలోని గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలకాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సీనియర్ నేత చిన్నారెడ్డి పార్టీ నియమావళిని అతిక్రమించి మాట్లాడటం సరికాదని, హద్దులు దాటే వారిపై చర్యలు తీసుకోకపోతే పార్టీకే నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం, పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో సమాచార లీకేజీలను అదుపు చేయాలని ఆయన కోరారు. ముఖ్య



మంత్రి రేవంత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడని, ఆయనకు ఎటువంటి ఆటంకాలు సృష్టించకుండా స్వేచ్ఛగా పనిచేసే అవకాశం కల్పించాలని గుత్తా సుఖేందర్ రెడ్డి హితవు పలికారు. ప్రస్తుతం ప్రభుత్వంపై సామాన్య ప్రజల్లో పెద్దగా వ్యతిరేకత లేదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తూనే, ప్రభుత్వం నూతన పథకాలను అమలు చేస్తోందని, అయితే ప్రభుత్వ కార్యక్రమాలకు మరింత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.



# ఎథిక్స్ కమిటీ మీటింగ్‌లో కౌశిక్ రెడ్డి వ్యవహారంపై వాడీవేడిగా చర్చ

**వచ్చేవారం మరోసారి భేటీ**

**హైదరాబాద్ , మహా :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వ్యవహారంపై అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ సమావేశంలో హాట్ హాట్ చర్చ జరిగింది. సభ హుందాతనాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి సభ్యుడి పైనా ఉందని ,సభలో మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సభ్యులు డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ సమావేశాల్లో కౌశిక్‌రెడ్డి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు, ఆయన వ్యవహరించిన తీరుపై శాసనసభ ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేసింది. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేయి చూపిస్తూ బెదిరించారని, అసభ్య పదజాలంతో దూషించారన్న అభియోగాలను కాంగ్రెస్ సభ్యులు కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. సభ హుందాతనాన్ని కాపాడేందుకు ఇలాంటి ఘటనలను తీవ్రంగా పరిగణించాలని కాంగ్రెస్ సభ్యులు కోరారు. భవిష్యత్తులో శాసనసభ సమావేశాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు కౌశిక్ రెడ్డిపై మోపిన రెండు అభియోగాలను ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ సభ్యులు కోరారు. కౌశిక్‌రెడ్డికి తన వివరణ చెప్పుకునే అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు. బీజేపీ, బీఆర్ఎస్ సభ్యులు ఎథిక్స్ కమిటీలో కలిసే పని చేస్తున్నారంటూ కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు. పాడి కౌశిక్‌రెడ్డికి నోటీసు ఇచ్చి వచ్చే వారం మరోసారి సమావేశమైనప్పుడు హాజరు అయ్యేట్లు చర్యలు తీసుకోవాలని కమిటీ నిర్ణయించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంపత్ కుమార్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలను సస్పెండ్ చేసిన అంశాన్ని కూడా కాంగ్రెస్ సభ్యులు ప్రస్తావించారు. సభా మర్యాదలకు భంగం కలిగించే ఘటనలపై అప్పట్లో తీసుకున్న చర్యలను గుర్తు చేస్తూ ఇప్పుడు కూడా అదే తరహాలో చర్యలు ఉండాలని స్పష్టం చేశారు. అయితే బీఆర్ఎస్ సభ్యులు మాత్రం కౌశిక్ రెడ్డిపై ఉన్న అభియోగాలను ఉపసంహరించుకోవాలని కమిటీని కోరారు. సమావేశంలో తమ వాదనను బలంగా వినిపించినట్లు మాజీ మంత్రి, ఎథిక్స్ కమిటీ సభ్యుడు వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు.

# జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికల సమరం

**ఆసియాలోనే అత్యంత ఖరీదైన పోరు**
**నేడే ఎన్నిక.. ఓటర్లుగా సీఎంలు, సినీ పారిశ్రామికదిగ్గజాలు**

**హైదరాబాద్, మహా:** దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తి రేకెత్తిస్తున్న ప్రఖ్యాత జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్ పాఠశాలలో ఆదివారం ఉదయం నుంచి పోలింగ్ ప్రారంభం కానుంది. ఆసియాలోనే అత్యంత సంపన్నమైన సొసైటీగా పేరుగాంచిన ఈ ప్రతిష్ఠాత్మక ఎన్నికల్లో రెండు ప్రధాన ప్యానెళ్లు హోరాహోరీగా తలపడుతున్నాయి.




**ఎన్నికల ప్రత్యేకతలు**

**విస్తీర్ణం ప్రాముఖ్యత:** సుమారు 1160 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ కాలనీలో దాదాపు 80 శాతం మంది నివాసితులు కోటీశ్వరులే కావడం విశేషం.

మొత్తం ఓటర్లు: సొసైటీ పరిధిలో మొత్తం 4,039 ఓట్లు ఉన్నాయి. ఇందులో అత్యధికంగా 1,656 మంది వీవీఐపీలు ఉండటం ఈ ఎన్నికల ప్రాధాన్యతను తెలపుతోంది.

**ఆర్థిక దిగ్గజాలు:** ఓటర్ల జాబితాలో 95 మంది మల్టీ మిలియనీర్లు, దేశంలోని టాప్100 ధనవంతుల్లో 68 మంది ఇక్కడే ఓటు హక్కు కలిగి ఉన్నారు.

ప్రధాన పోటీ: బొల్లినేని రవీంద్రనాథ్, బొల్లినేని శీనయ్య ప్యానెళ్లు ఈ ఎన్నికల్లో సర్వశక్తులు ఒడ్డుతూ నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడుతున్నాయి.

**ఓటు హక్కు వినియోగించుకోనున్న ప్రముఖులు**

ఈ ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, దేశ అత్యున్నత ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న ప్రముఖుల వివరాలు:

**రాజకీయ ప్రముఖులు:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్రరాష్ట్ర మంత్రులు, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాదెండ్ల మనోహర్.

**సినీ దిగ్గజాలు:** మెగాస్టార్ చిరంజీవి, అక్కినేని నాగార్జున, సూపర్‌స్టార్ మహేష్ బాబు, అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్, ప్రముఖ నిర్మాతలు నాగవంశీ, ఏషియన్ మూవీస్ సునీల్ నారంగ్ తదితరులు.

పారిశ్రామిక వేత్తలు: హెటిరో డ్రగ్స్ పార్థసారధి రెడ్డి, దివీస్ ల్యాబ్స్, ఎంఎస్ఎన్ ఫార్మా అధినేతలు, జ్యువెలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ కౌశిక్, ప్రముఖ బిల్డర్లు డీఎస్ఆర్, జీవీపీఆర్, కేఎన్ఆర్ గ్రూప్స్ అధిపతులు.న్యాయ నిపుణులు: సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ చలమేశ్వర్ తదితరులు.

**యమ కాస్టింగ్.. హైటెన్షన్ వాతావరణం**

కేవలం 4 వేల మందికి పైగా ఓటర్లు ఉన్నప్పటికీ.. ఇక్కడ ఓటు బ్యాంకు కలిగిన వ్యక్తుల స్థాయి దృష్ట్యా ఈ ఎన్నిక దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కోట్ల రూపాయల లావాదేవీలు, ప్రచార వ్యూహాలతో ఈ ఎన్నిక "యమ కాస్ట్లీ"గా మారింది. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ పోరులో ఏ ప్యానెల్ విజయం సాధిస్తుందనేది రాజకీయ, పారిశ్రామిక వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది.

# సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**హైదరాబాద్, మహా :** తెలంగాణ శాసనసభ, శాసనమండలి సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ఉభయ సభల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆరోజు ఉదయం 10 గంటలకు శాసనసభ సమావేశం ప్రారంభం కానుంది. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి సర్క్యులర్ జారీ చేసి సభ్యులకు సమాచారం అందించారు. సమావేశాల నిర్వహణ, సభా కార్యక్రమాలు, చర్చించాల్సిన అంశాలపై అధికార, ప్రతిపక్ష పార్టీల్లో ఇప్పటికే కసరత్తు మొదలైంది. సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగాలన్నది తొలి రోజు సభ ప్రారంభమైన తర్వాత జరిగే శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ (బీఏసీ) సమావేశంలో నిర్ణయించే అవకాశం ఉంది. సభలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, చర్చకు తీసుకురావాల్సిన అంశాలు, ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బిల్లులు, తీర్మానాలు తదితర అంశాలపై బీఏసీలో చర్చించి కార్యాచరణను ఖరారు చేయనున్నారు. దీంతో సమావేశాల వ్యవధి, రోజువారీ కార్యక్రమాలపై తొలి రోజు స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం చర్చనీయాంశంగా ఉన్న పలు అంశాలను ప్రతిపక్షాలు సభలో ప్రస్తావించేందుకు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా 22ఏ భూముల వ్యవహారం,



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, విద్యార్థుల సమస్యలు, పాలిటెక్నిక్ విద్యపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, సాగునీటి ప్రాజెక్టులు, కృష్ణా-గోదావరి జలాల వినియోగం వంటి అంశాలు సభలో చర్చకు వచ్చే అవకాశముంది. ప్రభుత్వం కూడా పలు కీలక అంశాలను సభ ముందుకు తీసుకురానుంది. వివిధ శాఖలకు సంబంధించిన బిల్లులు, విధానపరమైన నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. నియోజకవర్గాల అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, నిర్వాసితుల పరిహారం, పునరావాసం, అటవీ అనుమతులు వంటి అంశాలపైనా సభ్యులు ప్రశ్నలు సంధించే అవకాశం ఉంది. ప్రజా ప్రాధాన్యం ఉన్న అంశాలపై సభ్యులు ముందుగానే ప్రశ్నలు సమర్పించాలని శాసనసభ కార్యదర్శి సూచించారు. నిర్ణీత గడువులో ప్రశ్నలను అందజేయాలని సభ్యులకు సమాచారం ఇచ్చారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఆయా శాఖలకు సంబంధించిన మంత్రులు సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వనున్నారు. దీంతో ప్రభుత్వ పథకాల అమలు, నిధుల కేటాయింపు, శాఖల పనితీరు, పెండింగ్ సమస్యలపై సభ్యులు ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం ఉంది.

ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఇప్పటికే అసెంబ్లీ సమావేశాలకు సంబంధించిన అంశాలపై దృష్టి సారించింది. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించేందుకు ఆ పార్టీ సిద్ధమవుతోంది. ముఖ్యంగా 22ఏ జాబితాలోని భూముల వ్యవహారాన్ని ప్రధానంగా లేవనెత్తే అవకాశం ఉంది. భూముల వివాదం, రైతుల సమస్యలు, ప్రభుత్వ నిర్ణయాలపై స్పష్టత వంటి అంశాలను ప్రస్తావిస్తూ అధికార పక్షాన్ని నిలదీయాలని ప్రతిపక్షం భావిస్తోంది. మరోవైపు బీజేపీ కూడా అసెంబ్లీ సమావేశాలను రాజకీయంగా వినియోగించుకునేందుకు సిద్ధమవుతోంది.

# చెరువుల రక్షణకు నీటిపారుదల చట్టం

( మొదటి పేజీ తరువాయి )

, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచడం, రైతులకు స్థిరమైన సాగు అవకాశాలు కల్పించడం లక్ష్యంగా చర్యలు చేపట్టాలని తెలిపింది. చెరువుల పరిరక్షణకు ప్రత్యేకంగా చిన్న నీటిపారుదల చట్టాన్ని రూపొందించాలని కమిషన్ సిఫారసు చేసింది. చెరువుల పూర్తి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) సరిహద్దులను తక్షణమే గుర్తించి, ఆక్రమణలను తొలగించి వాటిని పరిరక్షించాలని సూచించింది. చెరువుల రక్షణకు శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్తులో ఆక్రమణలు, నీటి వనరుల క్షీణతను అడ్డుకోవచ్చని పేర్కొంది.

తెలంగాణలో చెరువులకు వ్యవసాయంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోనూ కీలక పాత్ర ఉందని కమిషన్ అభిప్రాయపడింది. చెరువుల పునరుద్ధరణతో సాగునీటి లభ్యత పెరగడంతోపాటు భూగర్భ జలాల మట్టాలు మెరుగుపడే అవకాశం ఉందని తెలిపింది. నీటి భద్రత, వ్యవసాయ స్థిరీకరణ, గ్రామీణ ప్రజల జీవనోపాధుల అభివృద్ధికి చెరువుల పరిరక్షణ అత్యంత అవసరమని స్పష్టం చేసింది.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమిషన్ సిఫారసులపై ప్రతినిధులతో చర్చించారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చేందుకు పంటల మార్పిడిపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉద్యానవన పంటల సాగును పెంచడంతోపాటు రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పీవోలు) ఏర్పాటు, వాటి బలోపేతంపై కూడా కమిషన్ దృష్టి సారించాలని సీఎం సూచించారు.

నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని పంటల ఎంపిక జరగాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ఒకే రకమైన పంటలపై ఆధారపడకుండా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతోపాటు వ్యవసాయ ఆదాయాన్ని పెంచే అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఉద్యానవన పంటలకు మార్కెట్ అవకాశాలను అనుసంధానించడం ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని కూడా ప్రస్తావించారు.

గత రెండేళ్లలో రైతు సంక్షేమ కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు, ప్రభుత్వానికి అందించిన సూచనలను ప్ర



తినిధి బృందం ముఖ్యమంత్రికి వివరించింది. రైతుల సమస్యలపై కమిషన్ నిర్వహించిన అధ్యయనాలు, క్షేత్రస్థాయి పరిశీలనలు, ప్రభుత్వానికి అందించిన సిఫారసులపై చర్చించారు. కమిషన్ పనితీరుపై ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేసినట్లు అధికారులు తెలిపారు.

రాష్ట్రంలో చిన్న నీటిపారుదల వనరులను సమర్థంగా నిర్వహించేందుకు స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ సూచించింది. చిన్న నీటి వనరులను పెద్ద నీటిపారుదల ప్రాజెక్టులతో అనుసంధానించడం ద్వారా నీటి వినియోగాన్ని మరింత సమర్థంగా నిర్వహించవచ్చని పేర్కొంది. ఇందుకోసం కమాండ్ ఏరియా ఆధారిత నిర్వహణ వ్యవస్థలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని నివేదికలో వివరించింది.చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తే గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుందని కమిషన్ అభిప్రాయపడింది. వర్షపు నీటిని సమర్థంగా నిల్వ చేయడం, సాగునీటికి వినియోగించడం, భూగర్భ జలాలను పెంచడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొంది. చిన్న నీటివనరుల పరిరక్షణను కేవలం సాగునీటి అంశంగా కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానించి చూడాల్సిన అవసరం ఉందని తెలిపింది.



# నేపాల్ ఆకస్మిక వరదలు

- 600 దాటిన మృతుల సంఖ్య
- 2400మంది గల్లంతు
- శవాల ఫొటోల వద్ద కుటుంబాల రోదనలు

**మహా :** నేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు ఒక్కసారిగా గ్రామాలు, పట్టణాలను ఊడ్చేసింది. వరద ఉద్ధృతికి ఇళ్లు, వాహనాలు, రోడ్లు, వంతెనలు అన్నీ కొట్టుకుపోయాయి. జలవిద్యుత్ ప్రాజెక్టులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ పెను విపత్తు నుంచి కోలుకోవడానికి ఇప్పుడు నేపాల్ తీవ్రంగా శ్రమిస్తోంది. ఎటుచూసినా రోదనలు. హాహాకారాలు. ప్రళయం మిగిల్చిన విషాదం. శనివారం నాటికి నేపాల్‌లో మృతుల సంఖ్య 600 దాటగా, మరో 2400 మంది గల్లంతయ్యారు. పైగా వరద ప్రభావిత ప్రాంతాల్లో తరచూ వర్షాలు పడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లోనూ రెస్క్యూ బృందాలు ఎంతో శ్రమించి 163 మంది విదేశీయులతోపాటు, దాదాపు 2500 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరోవైపు ఆసుపత్రుల వెలుపల, చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వివరాలను చూసేందుకు కుటుంబాలు బారులు తీరుతున్నాయి. తమకు తెలిసిన వారు ఎవరైనా ఉన్నారేమోననే ఆశతో పేర్లు, ఫొటోలను ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారు. బతికున్న వారి జాబితాలో తమ వారి పేర్లు కనిపించకపోవడంతో, భారమైన హృదయంతో, మరణించిన వారి ఫొటోలు ఉన్న మరో జాబితా వైపు వెళ్తున్నారు. ఈ హృదయవిదారకమైన దృశ్యాలు చూపరులను కన్నీటి పర్యంతం చేస్తున్నాయి. కాగా, వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ సిబ్బంది రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా శ్రమిస్తున్నారు. వర్షాలను సైతం లెక్కచేయకుండా, బురదను తవ్వుకుంటూ గల్లంతైన వారి కోసం అన్వేషిస్తున్నారు. అప్పర్ త్రిశూలి 3ఏ జలవిద్యుత్ ప్రాజెక్ట్ వద్ద వందలాది మంది కార్మికులు సొరంగంలో చిక్కుకుపోయారు. అక్కడ టన్నుల కొద్దీ బురద పేరుకుపోయింది. నేపాల్ హోంమంత్రి సుదన్ గురుంగ్ స్వయంగా ప్రొక్లెన్లతో ఆ బురద తొలగింపు పనులను పర్యవేక్షించారు. ఆ టన్నెల్‌లో చిక్కుకుపోయిన 350 మందిని నేపాల్ ఆర్మీ సురక్షితంగా బయటకు తీసుకు వచ్చింది. గతంలో ఇలాంటి విపత్తులను ఎదుర్కొన్న అనుభవంతో, గల్లంతైనవారిని వెతకడం, బాధితులకు సహాయం చేయడం, పునర్నిర్మాణ ప్రక్రియను ప్రారంభించడంపై నేపాల్ దృష్టి సారించింది.

# అమరావతిలో డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్!

అమరావతి, మహా. : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఆధునిక మౌలిక వసతుల ఏర్పాటుకు మరో కీలక అడుగు పడింది. రాజధాని ప్రాంతంలో డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ (డీసీఎస్) ఏర్పాటు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్‌డీఏ) టెండర్లను ఆహ్వానించింది. సాధారణంగా ప్రతి భవనానికి ప్రత్యేకంగా ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకునే విధానానికి భిన్నంగా.. ఒకే కేంద్రీకృత శీతలీకరణ ప్లాంట్ నుంచి పైపుల ద్వారా పలు భవనాలకు చల్లని నీటిని సరఫరా చేసి వాటిని చల్లబరిచే విధంగా ఈ వ్యవస్థను అభివృద్ధి చేయనున్నారు. దీంతో భవనాల్లో ప్రత్యేకంగా భారీ ఏసీ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం తగ్గడంతోపాటు స్థల వినియోగం, విద్యుత్ వినియోగం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

రాజధాని అమరావతిని ఆధునిక, పర్యావరణహిత నగరంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంలో భాగంగా డీసీఎస్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారు. రాజధాని ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సముదాయాలు, సంస్థలు, ఇతర భారీ భవనాలు పెద్ద సంఖ్యలో నిర్మాణం కానున్నాయి. ఇలాంటి భవనాల్లో శీతలీకరణ కోసం ప్రత్యేక ఏసీ వ్యవస్థలు ఏర్పాటు చేస్తే ఒక్కో భవనానికి భారీగా విద్యుత్ అవసరం అవుతుంది. అంతేకాకుండా ప్రతి భవనంలో శీతలీకరణ పరికరాలకు ప్రత్యేక స్థలం కేటాయించాల్సి ఉంటుంది. దీనికి ప్రత్యామ్నాయంగా కేంద్రీకృత శీతలీకరణ వ్యవస్థను తీసుకురావడం ద్వారా ఖర్చులు, స్థల వినియోగం, విద్యుత్ అవసరాలను తగ్గించవచ్చని సీఆర్‌డీఏ భావిస్తోంది.

డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్‌లో ఒక కేంద్ర ప్లాంట్‌లో నీటిని చల్లబరచి, ప్రత్యేక పైపుల నెట్‌వర్క్ ద్వారా వివిధ భవనాలకు సరఫరా చేస్తారు. ఆయా భవనాల్లోని శీతలీకరణ వ్యవస్థలు ఈ చల్లని నీటిని ఉపయోగించుకుని భవనాల్లోని ఉష్ణోగ్రతను నియంత్రిస్తాయి. దీంతో ప్రతి భవనంలో పెద్ద సంఖ్యలో కూలింగ్ యూనిట్లు, చిల్లర్లు, సంబంధిత పరికరాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం తగ్గుతుంది.అమరావతి వంటి ప్రణాళికాబద్ధమైన రాజధాని నగరంలో ఈ విధానం మరింత సమర్థంగా పనిచేసే అవకాశం ఉంది. నగర నిర్మాణం ప్రారంభ దశలోనే భవిష్యత్తు అవసరాలను అంచనా వేసి కేంద్రీకృత శీతలీకరణ వ్యవస్థకు అవసరమైన పైపులైన్లు, ప్లాంట్లు, మౌలిక వసతులను ఏర్పాటు చేయవచ్చు. భవనాలు నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రత్యేకంగా వ్యవస్థను ఏర్పాటు చేయడం కంటే.. నగర ప్రణాళికలోనే డీసీఎస్‌ను భాగం చేయడం ద్వారా దీర్ఘకాలంలో నిర్వహణ సులభతరం కానుంది.విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం డీసీఎస్ ప్రధాన ప్రయోజనాల్లో ఒకటిగా భావిస్తున్నారు. భారీ వాణిజ్య, ప్రభుత్వ భవనాల్లో శీతలీకరణ వ్యవస్థలు ఏడాది పొడవునా గణనీయమైన విద్యుత్‌ను వినియోగిస్తాయి. అనేక భవనాలు తమ తమ ప్రత్యేక శీతలీకరణ యంత్రాలను వినియోగిస్తే విద్యుత్ డిమాండ్ మరింత పెరుగుతుంది. కేంద్రీకృత వ్యవస్థలో శీతలీకరణను సమర్థంగా నిర్వహించడం ద్వారా విద్యుత్ వినియోగాన్ని తగ్గించే అవకాశం ఉంటుంది.ఇదే సమయంలో భవనాల్లో స్థల ఆదా కూడా జరుగుతుంది. సాధారణంగా భారీ భవనాల్లో చిల్లర్లు, కూలింగ్ టవర్లు, ఇతర శీతలీకరణ పరికరాల కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించాల్సి ఉంటుంది. డిస్ట్రిక్ట్ కూలింగ్ వ్యవస్థలో ప్రధాన శీతలీకరణ యంత్రాంగం ఒకే ప్రాంతంలో ఉండటంతో ఆయా భవనాల్లో అవసరమైన పరికరాల పరిమాణం తగ్గుతుంది. ఫలితంగా భవనాల వినియోగానికి అదనపు స్థలం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.రాజధాని ప్రాంతంలో భవిష్యత్తులో భారీ నిర్మాణాలు చేపట్టనున్న నేపథ్యంలో డీసీఎస్ ద్వారా శీతలీకరణ అవసరాలను సమష్టిగా నిర్వహించే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ భవనాలు, కార్యాలయ సముదాయాలు, వాణిజ్య భవనాలు, ఇతర పెద్ద నిర్మాణాలను దశలవారీగా ఈ వ్యవస్థకు అనుసంధానించేలా ప్రణాళిక రూపొందించవచ్చు. దీంతో భవనాల సంఖ్య పెరిగినా ప్రతి భవనానికి ప్రత్యేకంగా భారీ శీతలీకరణ వ్యవస్థ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉండదు.



# తాష్కెంట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ

- విమానాశ్రయంలో ఘన స్వాగతం.
- అధ్యక్షుడు మిర్జియోయెవ్‌కు కృతజ్ఞతలు తెలిపిన మోదీ.

**తాష్కెంట్, మహా :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉజ్బెకిస్థాన్ రాజధాని తాష్కెంట్‌కు చేరుకున్నారు. విమానాశ్రయంలో ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ స్వయంగా ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోదీ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.తాష్కెంట్‌కు చేరుకున్న విషయాన్ని ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. "తాష్కెంట్‌కు చేరుకున్నాను. విమానాశ్రయంలో స్వాగతం పలికిన అధ్యక్షుడు మిర్జియోయెవ్‌కు ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.భారత్, ఉజ్బెకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, రక్షణ, ప్రాంతీయ సహకారం తదితర అంశాలపై చర్చలు జరిపే అవకాశం ఉంది. ప్రధాని మోదీ పర్యటనతో ఇరు దేశాల మధ్య సంబంధాలకు మరింత ఊపు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.



# అవమానాలు భరించలేకే బయటకొచ్చా

- జగన్‌కు నమ్మకద్రోహం చేయలేదు.
- ఇప్పుడు వైసీపీలో నంబర్–2 జగన్, నంబర్–1 సజ్జల.
- మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, మహా:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రాజకీయాలకు దూరంగా ఉన్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీలో తాను ఎదుర్కొన్న అవమానాలు, తనపై జరిగిన రాజకీయ దుష్ప్రచారం, తనపై నమోదైన కేసులను ప్రస్తావిస్తూ బహిరంగ లేఖ విడుదల చేశారు. తాను వైసీపీని వీడటానికి కారణం పార్టీపై అసంతృప్తి కాదని, కొంతకాలంగా తనను అవమానిస్తూ, కించపరుస్తూ వచ్చిన పరిణామాలేనని తెలిపారు. తనపై 'నమ్మకద్రోహి' అనే ముద్ర వేసేందుకు వైసీపీలోని ఒక కోటరీ ప్రయత్నించిందని ఆరోపించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తాను ఎప్పుడూ నమ్మకద్రోహం చేయలేదని, భవిష్యత్తులోనూ చేయబోనని స్పష్టం చేశారు.జగన్ రాజకీయ జీవితంలో తన పాత్రను గుర్తు చేస్తూ విజయసాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ 16 నెలలు జైలులో ఉన్న సమయంలో తాను కూడా 15 నెలలు జైలులో ఉన్నానని తెలిపారు. జగన్ కోసం తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో తనను నమ్మకద్రోహిగా చిత్రీకరించడం బాధాకరమని అన్నారు. తాను నిజంగా నమ్మకద్రోహం చేయాలనుకుని ఉంటే జగన్ జైలులో ఉన్న సమయంలోనే మరో రాజకీయ మార్గాన్ని ఎంచుకునేవాడినని పేర్కొన్నారు.తనపై నమోదైన కేసులను కూడా విజయసాయిరెడ్డి ప్రస్తావించారు. తనకు ఎలాంటి సంబంధం లేదని చెబుతున్న మద్యం కుంభకోణం కేసులో తనను నిందితుడిగా చేర్చారని ఆరోపించారు. ఆ కేసులో తనను ఏ5గా చేర్చారని తెలిపారు. కాకినాడ సీ పోర్టు కేసులోనూ తనను ఏ2గా చేర్చారని పేర్కొన్నారు. తనపై కేసులు, విచారణలు కొనసాగుతున్న సమయంలోనూ తాను జగన్‌కు, పార్టీకి అండగా నిలిచానని చెప్పారు. ఇన్ని పరిణామాల తర్వాత కూడా తనపై నమ్మకద్రోహి అనే ప్రచారం చేయడం వెనుక రాజకీయ ఉద్దేశం ఉందని ఆరోపించారు. "నేను నమ్మకద్రోహిని అయితే అప్పుడే కాంగ్రెస్‌తో సంధి చేసుకునేవాడిని. సజ్జల మాదిరిగా ఆనాడే మరో మార్గాన్ని ఎంచుకునేవాడిని" అని విజయసాయిరెడ్డి తన బహిరంగ లేఖలో పేర్కొన్నారు. తాను ఎప్పుడూ జగన్‌ను వదిలిపెట్టలేదని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజకీయ వైఖరిని మార్చుకోలేదని స్పష్టం చేశారు. తనపై వస్తున్న ఆరోపణలకు ఇదే తన సమాధానమని తెలిపారు. వైసీపీలో ప్రస్తుత పరిస్థితులపై కూడా విజయసాయిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీ వ్యవహారాల్లో తనకు కనిపిస్తున్న మార్పులను ప్రస్తావిస్తూ.. ఇప్పుడు వైసీపీలో నంబర్-2 జగన్ కాగా, నంబర్-1 సజ్జలగా మారిందని వ్యాఖ్యానించారు. సజ్జల రామకృష్ణారెడ్డి ఆధిపత్యంలో పార్టీ నడుస్తోందన్న భావన తనకు ఉందని పేర్కొన్నారు. సజ్జలకు తలవంచి పనిచేయడం తన వల్ల కాదని స్పష్టం చేశారు. తన రాజకీయ నిర్ణయానికి ఇదీ ఒక ప్రధాన కారణమని ఆయన వెల్లడించారు. వైసీపీలో తాను ఎదుర్కొన్న అవమానాలు తనకు బాధ కలిగించాయని విజయసాయిరెడ్డి తెలిపారు. పార్టీలో ఒకప్పుడు తనకు ఉన్న స్థానం, బాధ్యతలు, జగన్‌తో తనకు ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తుచేస్తూ.. తర్వాతి కాలంలో తనపై వ్యవహరించిన తీరు మారిందని ఆరోపించారు. తనను పక్కన పెట్టే ప్రయత్నాలు జరిగాయని, తనపై అనవసర ప్రచారం చేశారని పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసిన వ్యక్తిని నమ్మకద్రోహిగా ముద్ర వేయడం సరి కాదని అన్నారు. జగన్‌తో తన రాజకీయ అనుబంధాన్ని విజయసాయిరెడ్డి మరోసారి స్పష్టం చేశారు. తాను జగన్‌కు వ్యతిరేకంగా ఎప్పుడూ వ్యవహరించలేదని చెప్పారు. రాజకీయంగా విభేదాలు, వ్యక్తిగత అవమానాలు, పార్టీలో మారిన పరిస్థితులు వేర్వేరు అంశాలని పేర్కొన్నారు. తాను పార్టీ నుంచి బయటకు వచ్చినప్పటికీ జగన్‌పై వ్యక్తిగత ద్వేషం లేదని స్పష్టం చేశారు. అయితే తన ఆత్మగౌరవానికి భంగం కలిగే విధంగా ఎవరి ఆధీనంలోనూ పనిచేయడానికి సిద్ధంగా లేనని తేల్చి చెప్పారు. తనపై వచ్చిన 'నమ్మకద్రోహి' విమర్శలను విజయసాయిరెడ్డి తీవ్రంగా ఖండించారు. జగన్ జైలులో ఉన్న సమయంలో తాను ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేస్తూ.. ఆ కాలంలో తన వైఖరే తన నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. జగన్ 16 నెలలు జైలులో ఉన్న సమయంలో తాను 15 నెలలు జైలులో ఉన్నానని పేర్కొనడం ద్వారా పార్టీ పట్ల తన విధేయతను ఆయన గుర్తుచేశారు. తనపై నమోదైన కేసుల విషయంలోనూ రాజకీయ కక్ష సాధింపు జరిగిందన్న భావనను విజయసాయిరెడ్డి వ్యక్తం చేశారు. తనకు సంబంధం లేని కేసుల్లోనూ తన పేరును చేర్చారని ఆరోపించారు. మద్యం కుంభకోణం కేసులో ఏ5గా, కాకినాడ సీ పోర్టు కేసులో ఏ2గా తనను చేర్చారని పేర్కొన్నారు. ఈ కేసులపై దర్యాప్తు సంస్థలు, న్యాయస్థానాల్లో జరిగే ప్రక్రియకు సంబంధించిన తుది నిర్ణయాలు వేరే అంశమని, అయితే తనపై జరిగిన రాజకీయ ప్రచారాన్ని మాత్రం తాను అంగీకరించబోనని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా తన రాజకీయ వైఖరిపై పలు ఊహాగానాలు వచ్చాయని విజయసాయిరెడ్డి తెలిపారు. అయితే తాను ఎవరి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లొంగి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. తన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికే పార్టీ నుంచి బయటకు వచ్చానని తెలిపారు. తన రాజకీయ ప్రయాణంలో ఎదురైన పరిణామాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని భావించి ఈ బహిరంగ లేఖ రాస్తున్నట్లు పేర్కొన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి ప్రస్తావనను ప్రత్యేకంగా తీసుకొచ్చిన విజయసాయిరెడ్డి.. వైసీపీలో ప్రస్తుతం అధికార కేంద్రం మారిపోయిందన్న భావనను వ్యక్తం చేశారు. పార్టీ నిర్ణయాల్లో సజ్జల ప్రభావం పెరిగిందని ఆయన ఆరోపించారు. సజ్జలకు తలవంచి పనిచేయడం తన స్వభావం కాదని, అందుకే పార్టీ నుంచి బయటకు వచ్చానని తెలిపారు. అయితే తన నిర్ణయాన్ని జగన్‌కు నమ్మకద్రోహంగా చిత్రీకరించడం సరికాదని అన్నారు. "జగన్‌కు నేను నమ్మకద్రోహం చేయలేదు. చేయబోను" అని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. తన రాజకీయ నిర్ణయాన్ని వ్యక్తిగత ఆత్మగౌరవానికి సంబంధించిన అంశంగా మాత్రమే చూడాలని కోరారు. జగన్‌తో తన అనుబంధాన్ని ఎవరూ చెడగొట్టలేరని, అదే సమయంలో తనను అవమానించే విధంగా ఎవరి కిందా పనిచేయడానికి తాను సిద్ధంగా లేనని తేల్చి చెప్పారు. విజయసాయిరెడ్డి బహిరంగ లేఖతో వైసీపీలో అంతర్గత వ్యవహారాలు మరోసారి రాజకీయ చర్చకు వచ్చాయి. ముఖ్యంగా పార్టీ నాయకత్వంలో ఎవరి ప్రభావం ఎంత ఉంది? జగన్ తర్వాత కీలక నిర్ణయాల్లో ఎవరి పాత్ర ఎక్కువ? అనే అంశాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు వైసీపీ రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. మరోవైపు తాను పార్టీకి ద్రోహం చేయలేదని, అవమానాలను భరించలేకే బయటకు వచ్చానని ఆయన స్పష్టం చేయడం ద్వారా తన రాజకీయ నిర్ణయానికి కారణాలను బహిరంగంగా వెల్లడించారు.

# రాజులా ఫీల్ అవుతున్నారా?

- ఎఫ్‌డీఏపై బాంబే హైకోర్టు తీవ్ర ఆగ్రహం.
- 88 శాతం నిబంధనలు పాటిస్తున్నా ఐదు రెస్టారెంట్ల లైసెన్సులు ఎందుకు సస్పెండ్ చేశారు?



**ముంబయి, మహా :** ఆహార భద్రతా నిబంధనల అమలులో మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) వ్యవహరిస్తున్న తీరుపై బాంబే హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. నిబంధనలను అమలు చేయాల్సిన బాధ్యత అధికారులకు ఉన్నప్పటికీ.. ఆ అధికారాలను విచక్షణ లేకుండా, తొందరపాటుగా వినియోగించడం సరికాదని స్పష్టం చేసింది. "దోమను చంపేందుకు కత్తిని ఉపయోగించినట్లుగా వ్యవహరిస్తున్నారు. మీకు అధికారం ఉందని ఏమైనా చేస్తారా? మీరేమైనా రాజులమని భావిస్తున్నారా?" అంటూ ఎఫ్‌డీఏ అధికారులను ధర్మాసనం ప్రశ్నించింది. ముంబయి క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఏ) ప్రాంగణంలోని ఐదు రెస్టారెంట్ల లైసెన్సుల సస్పెన్షన్‌కు సంబంధించిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ ఘాటు వ్యాఖ్యలు చేసింది.

ఎంసీఏకు చెందిన శరద్ పవార్ ఇండోర్ క్రికెట్ అకాడమీ ప్రాంగణంలో ఉన్న ఐదు రెస్టారెంట్లపై ఎఫ్‌డీఏ అధికారులు ఇటీవల తనిఖీలు నిర్వహించారు. ఆహార పదార్థాల నిల్వ, శీతలీకరణ, ఉష్ణోగ్రత నియంత్రణ, పరిశుభ్రత, ఆహార నిర్వహణకు సంబంధించిన కొన్ని లోపాలను అధికారులు గుర్తించారు. అనంతరం ఐదు రెస్టారెంట్ల ఆహార లైసెన్సులను సస్పెండ్ చేశారు. దీంతో ఎంసీఏ బాంబే హైకోర్టును ఆశ్రయించింది. ఈ వ్యవహారంలో తాజాగా నిర్వహించిన తనిఖీల్లో రెస్టారెంట్లు ఆహార భద్రతా నిబంధనల్లో 88 శాతం వరకు పాటిస్తున్నట్లు తేలడం కోర్టు విచారణలో కీలక అంశంగా మారింది.ముంబయిలోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ ప్రాంతంలో ఉన్న ఎంసీఏ ప్రాంగణంలోని ఈ రెస్టారెంట్లలో పెర్మిట్ రూమ్, పెవిలియన్, మెడిటరేనియన్, ఓరియంటల్ స్వింగ్, క్లబ్‌వే అండ్ పేస్ట్రీ కౌంటర్ ఉన్నాయి. ఆగస్టు 20న ఎఫ్‌డీఏ అధికారులు తనిఖీలు చేపట్టగా కొన్ని లోపాలు గుర్తించినట్లు పేర్కొన్నారు. మరుసటి రోజే లైసెన్సులను సస్పెండ్ చేయడంతో ఎంసీఏ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.ఎంసీఏ తరఫు న్యాయవాదులు వాదిస్తూ.. ఎఫ్‌డీఏ తీసుకున్న చర్య అత్యంత కఠినంగా ఉందని పేర్కొన్నారు. రెస్టారెంట్ల నిర్వహణకు సంబంధించిన పరిపాలనా, ఒప్పందపరమైన అంశాలను ఆహార లైసెన్సుల సస్పెన్షన్‌కు కారణంగా చూపడం సరికాదని వాదించారు. రెస్టారెంట్ల నిర్వహణను ఎం/ఎస్ షిర్కే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చేపడుతున్నప్పటికీ, లైసెన్సులు ఎంసీఏ పేరుతో ఉండటాన్ని ఎఫ్‌డీఏ అభ్యంతరంగా చూపిందని తెలిపారు. ఈ విషయంలో ముందుగా సంబంధిత పక్షాలకు నోటీసులు జారీ చేసి, వారి వివరణ తీసుకున్న తర్వాతే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఎంసీఏ తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

ఈ వ్యవహారంపై గత విచారణలోనే బాంబే హైకోర్టు ఎఫ్‌డీఏ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. పరిస్థితులను వాస్తవికంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించింది. అనంతరం నిర్వహించిన తాజా తనిఖీల్లో ఐదు రెస్టారెంట్లు ఆహార భద్రతా నిబంధనల్లో 88 శాతం వరకు పాటిస్తున్నట్లు నివేదిక రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయినప్పటికీ లైసెన్సుల సస్పెన్షన్‌ను కొనసాగించేందుకు ఎఫ్‌డీఏ ప్రయత్నించడంతో ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. ఈ కేసును విచారించిన యాక్టింగ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రవీంద్ర ఘుగే, జస్టిస్ గౌతమ్ అంఖడ్‌ల ధర్మాసనం.. గతంలో ఇచ్చిన సూచనలను అధికారులు ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని ప్రశ్నించింది. నిబంధనలను అమలు చేయడం అవసరమే అయినప్పటికీ.. వాటిని అక్షరాలా పట్టుకుని, పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని పేర్కొంది. అధికారులకు విచక్షణాధికారం ఉన్నంత మాత్రాన దానిని ఏ విధంగానైనా ఉపయోగించకూడదని స్పష్టం చేసింది."మేము చెప్పినప్పటికీ ఎఫ్‌డీఏ అధికారులు ఆదేశాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. ఆచరణాత్మక దృక్పథంతో వ్యవహరించకుండా నిబంధనలపైనే పట్టుబడుతున్నారు. అధికారులను పదేపదే మందలించడం మాకే విసుగుగా ఉంది. ఇక కఠినమైన ఆదేశాలు ఇవ్వాల్సిన సమయం వచ్చింది" అంటూ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను అధికారులు పట్టించుకోకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది.అధికారుల చర్యల తీరుపై ధర్మాసనం మరింత ఘాటుగా స్పందించింది. "దోమను చంపేందుకు కత్తిని ఎందుకు ఉపయోగించాలి? మీకు అధికారం ఉందని మీరు రాజులమని భావిస్తున్నారా?" అంటూ ప్రశ్నించింది. చట్టం ఇచ్చిన అధికారాలను ప్రజా ప్రయోజనాల కోసం, అవసరమైన స్థాయిలో మాత్రమే వినియోగించాలని సూచించింది.

# అప్పు కట్టేందుకు అప్పు చేయాల్సిన పరిస్థితి

- పరిమిత బడ్జెట్‌లో హామీల అమలు.
- సెప్టెంబరులో పార్టీ సమస్యలన్నీ కొలిక్కి వస్తాయి.
- పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్.



**హైదరాబాద్, మహా :** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కారణంగా అప్పులు తీర్చేందుకు కూడా అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. రాష్ట్రంపై రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల భారం ఉందని పేర్కొన్నారు. పరిమిత బడ్జెట్‌లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దడంతోపాటు సంక్షేమ పథకాలకు నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. 'క్రాస్ ఫైర్' కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్‌కుమార్ గౌడ్ రాష్ట్ర రాజకీయాలు, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, ప్రతిపక్షాల ఆరోపణలు, పార్టీ అంతర్గత అంశాలపై మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా అప్పులు చేయడంతోపాటు భూముల విక్రయాలకు పాల్పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని అనుసరిస్తోందన్న విమర్శలను మహేశ్‌కుమార్ గౌడ్ ఖండించారు. గత ప్రభుత్వం వందల ఎకరాల భూములను విక్రయిస్తే.. ప్రస్తుత ప్రభుత్వం అవసరానికి అనుగుణంగా మాత్రమే భూములను విక్రయిస్తోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతోపాటు పేదల సంక్షేమాన్ని కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అందుకే అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవాల్సి వస్తోందని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న 30 శాతం కమీషన్ల ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని అన్నారు. ఒక కోటి రూపాయల విలువైన పనిలో కాంట్రాక్టర్‌కు అన్ని ఖర్చులు పోగా మిగిలేది 20 నుంచి 30 శాతం మాత్రమేనని పేర్కొన్నారు. ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేయడం సరికాదన్నారు.కాంగ్రెస్ నుంచి ఏఐసీసీకి నిధులు తరలిస్తున్నారన్న ఆరోపణలను కూడా మహేశ్‌కుమార్ గౌడ్ తోసిపుచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిధులు బీజేపీతో పోలిస్తే ఐదు శాతం కూడా ఉండవని అన్నారు. గాంధీభవన్ ఖాతాలో లక్షల రూపాయల స్థాయిలోనే నిధులు ఉంటాయని పేర్కొన్నారు. పార్టీ ఆర్థిక వ్యవహారాలపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు.

రాహుల్‌గాంధీపై వస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. రాహుల్‌గాంధీకి డబ్బుపై ఆశ లేదని, దేశం కోసం ఆయన కుటుంబం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిందని పేర్కొన్నారు. వ్యక్తిగత విమర్శలతో రాజకీయాలను దిగజార్చకూడదని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో సవాళ్లు ఉన్నాయని మహేశ్‌కుమార్ గౌడ్ అంగీకరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, పరిమిత బడ్జెట్ కారణంగా అన్ని హామీలను ఒకేసారి అమలు చేయడం సాధ్యం కాదని చెప్పారు. అయినప్పటికీ ఒక్కో హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, పేదలకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.

పార్టీ నాయకులకు ఇచ్చిన హామీల అమలుపైనా ఆయన స్పందించారు. కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని ఇచ్చిన హామీపై మాట్లాడుతూ.. రాజకీయాల్లో కొంత ఓపిక అవసరమని, సమయం వచ్చినప్పుడు నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ప్రస్తుతం ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రివర్గంలో ఉండటం కూడా ఒక అంశమని పేర్కొన్నారు.

కొండా సురేఖ వంటి సీనియర్ నాయకులకు పదవులు ఇవ్వకపోవడం పార్టీకి ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అభిప్రాయపడ్డారు. పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని పార్టీగా ముద్ర పడకుండా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పార్టీలోని చిన్నపాటి సమస్యలన్నీ సెప్టెంబరులో కొలిక్కి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

సోషల్ మీడియాలో ముఖ్యమంత్రి, మంత్రులు, వారి కుటుంబ సభ్యులపై వస్తున్న ఆరోపణలను కూడా ఆయన ఖండించారు. ఆధారాలు లేకుండా వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలో ఉన్న ప్రతి అంశాన్ని నిజమని నమ్మాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిపై ఆరోపణలు వచ్చినప్పుడు తోటి మంత్రులు, నాయకులు రక్షణగా నిలబడటం లేదన్న విమర్శలను ఆయన తోసిపుచ్చారు. "నేను రెస్క్యూకి వస్తున్నాను.. నా డ్యూటీ నేను చేస్తున్నాను" అని అన్నారు. పార్టీ అధ్యక్షుడిగా తన బాధ్యతను తాను నిర్వర్తిస్తున్నానని స్పష్టం చేశారు.

ఇటీవల వివాదానికి దారితీసిన 22ఏ భూముల అంశంపైనా మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు. ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారని, రెవెన్యూ మంత్రి మీడియా సమావేశం నిర్వహించి వివరణ ఇచ్చారని తెలిపారు. ఎక్కడైనా పొరపాట్లు జరిగితే వాటిని గుర్తించి వెంటనే సరిదిద్దుతున్నామని చెప్పారు.

గతంలో ధరణి వ్యవస్థ కారణంగా సామాన్యులు ఎదుర్కొన్న ఇబ్బందులు పునరావృతం కాకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోందని అన్నారు. భూ రికార్డులు, భూముల లావాదేవీల విషయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా వ్యవస్థను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. చిన్నపాటి లోపాలు తలెత్తినా వాటిని వెంటనే గుర్తించి పరిష్కరించే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

# మైనారిటీలను ఓటు బ్యాంకుగా చూసిన కాంగ్రెస్

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు.

**మహబూబ్‌నగర్, మహా :** మైనారిటీలను కాంగ్రెస్ పార్టీ కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుందని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా వారికి సాధికారత కల్పిస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు అన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని, కులాలు, మతాలు వేరైనా భారతీయులుగా ఐక్యంగా జీవించడమే దేశ గొప్పతనమని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీజేపీ రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ పార్టీ ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటూ విభజన రాజకీయాలు చేసిందని రామచందర్‌రావు విమర్శించారు. బీజేపీ మాత్రం మతం, కులం ఆధారంగా వివక్ష లేకుండా అందరికీ సంక్షేమ ఫలాలు అందించే విధానాన్ని అనుసరిస్తోందన్నారు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్' నినాదంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల్లో మైనారిటీ వర్గాలకు చెందిన వారి సంఖ్య గణనీయంగా ఉందని రామచందర్‌రావు పేర్కొన్నారు. ముద్రా, జన్‌ధన్, ఉజ్వల, ఉడాన్ వంటి పథకాల ద్వారా మైనారిటీ వర్గాలకు ప్రయోజనం కలుగుతోందన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడంతోపాటు ముస్లిం యువత సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో రాణించేందుకు కేంద్రం ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. విద్య, ఉపాధి, స్వయం ఉపాధి రంగాల్లో అవకాశాలు కల్పించడం ద్వారా మైనారిటీలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)పై కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అపోహలు సృష్టించిందని రామచందర్‌రావు ఆరోపించారు. పొరుగు దేశాల్లో మతపరమైన వేధింపులకు గురై భారత్‌కు వచ్చిన కొన్ని మైనారిటీ వర్గాలకు పౌరసత్వం కల్పించేందుకు ఉద్దేశించిన చట్టమే సీఏఏ అని ఆయన వివరించారు. ఈ చట్టంపై తప్పుడు ప్రచారం చేసి దేశంలో ఆందోళనలకు కారణమయ్యేలా కాంగ్రెస్ ప్రయత్నించిందని విమర్శించారు. అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కూడా ఈ అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకున్నారని ఆరోపించారు.

# చెక్కుచెదరని కూటమి బలం..

**అమరావతి, మహా :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మళ్లీ సర్వేల వేడి మొదలైంది. 2024 ఎన్నికల్లో అపూర్వ విజయంతో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ప్రస్తుతం 27వ నెలలోకి అడుగుపెట్టింది. అధికారంలో ఉన్న ప్రభుత్వంపై కొంత మేర వ్యతిరేకత ఏర్పడటం సహజమే. రెండేళ్లకు పైగా పాలన సాగిన తర్వాత ప్రజల్లో అసంతృప్తి ఉందని ప్రతిపక్షాలు చెప్పడం కూడా రాజకీయాల్లో కొత్తేమీ కాదు. అయితే ఆ వ్యతిరేకత ఎన్నికల ఫలితాన్ని మార్చే స్థాయికి చేరిందా? అధికార కూటమిని దాటి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి పుంజుకుందా? అన్న ప్రశ్నలకు తాజాగా వచ్చిన ఇండియా టుడే-సీ ఓటర్ 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వే మాత్రం భిన్నమైన సమాధానం ఇచ్చింది. ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి 25లో 20 స్థానాలు సాధించే అవకాశముందని అంచనా వేసింది. టీడీపీ, జనసేన తమ బలాన్ని దాదాపు నిలబెట్టుకుంటాయని, బీజేపీకి మాత్రం కొంత నష్టం ఉండొచ్చని ఈ అంచనా చెబుతోంది.

ఇక్కడే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రచారానికి కొత్త సవాలు ఎదురైనట్టయింది. ఇటీవల రాష్ట్రంలో చర్చకు వచ్చిన మరో సర్వేలో వైసీపీకి గణనీయమైన ఆధిక్యం ఉంటుందని, ఇప్పటికిప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే వైసీపీ తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలున్నాయని ప్రచారం జరిగింది. హైదరాబాద్‌కు చెందిన 'ఐబిటియన్స్ గ్రూప్' పేరుతో వెలువడిన 'మూడ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' అంచనాల్లో వైసీపీకి 83 అసెంబ్లీ స్థానాలు, కూటమికి 62 స్థానాలు వస్తాయని, మిగిలిన స్థానాల్లో హోరాహోరీ పోటీ ఉంటుందని పేర్కొన్నట్లు పలు తెలుగు మీడియా సంస్థలు రాశాయి. అదే అంచనాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిత్వానికి జగన్‌కు 44 శాతం, చంద్రబాబుకు 32 శాతం, పవన్ కల్యాణ్‌కు 6 శాతం, నారా లోకేశ్‌కు 5 శాతం మద్దతు ఉన్నట్లు ప్రచారం జరిగింది. అయితే ఆ సర్వేకు సంబంధించిన పూర్తి శాస్త్రీయ పద్ధతి, నమూనా పరిమాణం, నియోజకవర్గాల వారీగా ముడి డేటా వంటి వివరాలు విస్తృతంగా ధ్రువీకరించబడిన ప్రాథమిక ఆధారాల్లో కనిపించకపోవడంతో దానిని ఖచ్చితమైన ఎన్నికల ఫలితంగా చూడటం సరికాదు.

దీనికి భిన్నంగా ఇండియా టుడే-సీ ఓటర్ సర్వే జాతీయ స్థాయిలో చాలా పెద్ద డేటా ఆధారంగా రూపొందింది. ఆగస్టు 2026 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వే కోసం జూలై 1 నుంచి ఆగస్టు 25 మధ్య 25,184 మందిని ప్రత్యక్షంగా ప్రశ్నించడంతో పాటు, గత ఆరు నెలల్లో సీ ఓటర్ నిర్వహించిన ట్రాకింగ్‌లో భాగంగా 91,795 ఇంటర్వ్యూలను కూడా విశ్లేషణలో చేర్చారు. అంటే మొత్తంగా లక్షకు పైగా స్పందనలను ఆధారంగా తీసుకున్న జాతీయ స్థాయి అధ్యయనంగా దీనిని ఇండియా టుడే పేర్కొంది.

జాతీయ ఫలితాలను చూస్తే ఎన్డీఏకు స్వల్పంగా ఎదురుదెబ్బ కనిపిస్తున్నప్పటికీ అధికారాన్ని కోల్పోయేంత స్థాయిలో పరిస్థితి లేదన్నది ఈ సర్వే ప్రధాన సందేశం. ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఎన్డీఏకు 45 శాతం ఓట్లతో 326 స్థానాలు వస్తాయని అంచనా వేసింది. జనవరి 2026 సర్వేతో పోలిస్తే ఎన్డీఏ అంచనా 352 నుంచి 326కు తగ్గింది. అంటే 26 స్థానాల నష్టం కనిపిస్తోంది. బీజేపీకి ఒంటరిగా 261 స్థానాలు వస్తాయని అంచనా. కాంగ్రెస్ 106 స్థానాలకు చేరుతుందని, ఇండియా కూటమి మొత్తం 185 స్థానాలు సాధించవచ్చని సర్వే పేర్కొంది. అంటే అధికార పక్షానికి వ్యతిరేకంగా కొంత ఓటు మార్పు కనిపిస్తున్నా, ఎన్డీఏ మాత్రం స్పష్టమైన మెజార్టీతోనే అధికారాన్ని నిలబెట్టుకునే స్థితిలో ఉందన్నది గణాంకాల సారాంశం.

ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ఫలితం మరింత ఆసక్తికరంగా మారింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 25 స్థానాల్లో ఎన్డీఏ 21 స్థానాలను కైవసం చేసుకుంది. టీడీపీ 16, బీజేపీ 3, జనసేన 2 స్థానాల్లో విజయం సాధించాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి నాలుగు స్థానాలు దక్కాయి. అసెంబ్లీ ఎన్నికల్లో అయితే కూటమి మరింత భారీ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి 175 అసెంబ్లీ స్థానాల్లో 164 స్థానాలు గెలుచుకోగా, వైసీపీ కేవలం 11 స్థానాలకు పరిమితమైంది.ఇప్పుడు రెండు సంవత్సరాలకుపైగా కాలం గడిచిన తర్వాత కూడా లోక్‌సభ స్థాయిలో కూటమి 20 స్థానాలను నిలబెట్టుకునే అవకాశముందని ఇండియా టుడే-సీ ఓటర్ అంచనా వేయడం రాజకీయంగా కీలక సంకేతంగా మారింది. జనవరి 2026లో ఇదే సర్వే ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏకు 24 లోక్‌సభ స్థానాలు వస్తాయని అంచనా వేసింది. ఆగస్టు నాటికి అది 20కి తగ్గింది. అంటే కూటమి పట్ల కొంత అసంతృప్తి లేదా ఓటు మార్పు చోటుచేసుకున్నట్లు భావించవచ్చు. కానీ ఆ తగ్గుదల మొత్తాన్ని వైసీపీ తిరిగి అధికారంలోకి వస్తున్న సంకేతంగా మాత్రం చదవలేం. ఎందుకంటే కూటమి ఇప్పటికీ 25లో 20 స్థానాలతో స్పష్టమైన ఆధిక్యంలోనే ఉంది.

ఇక్కడ ఒక కీలక రాజకీయ విషయాన్ని గుర్తించాలి. ఈ సర్వే లోక్‌సభ స్థానాల అంచనాను మాత్రమే ఇస్తోంది. దానిని నేరుగా 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు అన్వయించడం సాంకేతికంగా సరైంది కాదు. లోక్‌సభ ఎన్నికల్లో జాతీయ నాయకత్వం, కేంద్ర ప్రభుత్వ పనితీరు, ప్రధానమంత్రి అభ్యర్థిత్వం, జాతీయ అంశాలు, కూటమి ఓట్ల బదిలీ వంటి అంశాలు ప్రభావితం చేస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే పనితీరు, అభ్యర్థి వ్యక్తిగత బలం, గ్రామస్థాయి సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, కుల-ప్రాంతీయ సమీకరణాలు, స్థానిక నాయకత్వం వంటి అంశాలు మరింత బలంగా పనిచేస్తాయి. అందువల్ల 20 లోక్‌సభ స్థానాల అంచనాను 'కూటమి 2029లో ఖచ్చితంగా గెలుస్తుంది' అనే తుది తీర్పుగా చూడటం కూడా అంతే తప్పు. అయితే ప్రస్తుతం కూటమి పూర్తిగా కుప్పకూలిపోయిందనే వైసీపీ వాదనకు ఈ సర్వే బలమైన ఆధారం ఇవ్వడం లేదన్నది మాత్రం స్పష్టం.

**కూటమికి తగ్గుదల.. కానీ ప్రమాద ఘంటిక కాదు**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమికి 21 నుంచి 20 స్థానాలకు తగ్గుదల రావడం చిన్న విషయమే అయినా, దాన్ని పూర్తిగా విస్మరించడానికి కూడా వీల్లేదు. అధికారంలో ఉన్న ప్రతి పార్టీకి ఇది ఒక హెచ్చరిక. 2024లో వచ్చిన 164 అసెంబ్లీ స్థానాల భారీ విజయం రాజకీయంగా ఎంత పెద్దదో, ఆ స్థాయి మద్దతును రెండోసారి సాధించడం అంత సులభం కాదన్న వాస్తవాన్ని కూటమి నాయకత్వం గుర్తించాల్సిన సమయం ఇది.

జూన్ 2026లో రెండేళ్ల పాలన పూర్తి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, పెట్టుబడులు, పరిపాలనా సంస్కరణలపై దృష్టి పెట్టిందని చెప్పారు. 2024లో ప్రజలు ఇచ్చిన తీర్పును కేవలం రాజకీయ విజయం కాకుండా రాష్ట్ర పునర్నిర్మాణానికి అప్పగించిన బాధ్యతగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడే సమయానికి రాష్ట్రం అనేక ఆర్థిక, పరిపాలనా సమస్యల్లో ఉందని కూడా ఆయన చెప్పారు.

కూటమి ప్రభుత్వం తన రెండేళ్ల పనితీరును ప్రజల ముందుంచేందుకు వివిధ శాఖల 'ప్రోగ్రెస్ రిపోర్ట్ 2024-26'లను సిద్ధం చేయడం కూడా ఇదే నేపథ్యంలో జరిగింది. గత ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రాల్లో పేర్కొన్న అంశాలపై తీసుకున్న చర్యలను 'యాక్షన్ టేకెన్ రిపోర్ట్'ల రూపంలో ప్రజలకు వివరించాలనే ఉద్దేశంతో ఈ నివేదికలను రూపొందించినట్లు అప్పట్లో ప్రభుత్వం వెల్లడించింది.

అయితే ప్రతిపక్ష వైసీపీ దీనికి పూర్తి భిన్నమైన చిత్రాన్ని ప్రజల ముందు ఉంచుతోంది. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, ప్రజలను మోసం చేసిందని వైఎస్ జగన్ ఆరోపిస్తున్నారు. రెండు సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా 'రెండేళ్ల చంద్రబాబు మోసం' పేరుతో నిరసనలు కూడా నిర్వహించింది. జగన్ ప్రభుత్వం ఇచ్చిన 143 హామీల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తూ విమర్శలు గుప్పించారు.అంటే రాష్ట్ర రాజకీయాల్లో ప్రస్తుతం రెండు భిన్నమైన కథనాలు నడుస్తున్నాయి. అధికార కూటమి 'పునర్నిర్మాణం-అభివృద్ధి-సంక్షేమం' అనే నినాదంతో ముందుకు వెళ్తుంటే, వైసీపీ 'హామీల వైఫల్యం-ప్రజా అసంతృప్తి-కూటమి పాలనపై వ్యతిరేకత' అనే కథనాన్ని బలపరచడానికి ప్రయత్నిస్తోంది. ఈ రెండు కథనాల్లో ఏది ప్రజల మనసును ఎక్కువగా ప్రభావితం చేస్తుందన్నది 2029 ఎన్నికల నాటికి తెలుస్తుంది.

**జగన్ శిబిరానికి అసలు సవాలు ఇక్కడే**

వైసీపీకి తాజా సర్వే ఫలితాల్లో ఇబ్బంది కలిగించే అంశం కేవలం 20 లోక్‌సభ స్థానాల అంచనా కాదు. అంతకంటే ముఖ్యమైనది కూటమి ఓటు బదిలీ వ్యవస్థ ఇంకా బలంగా ఉండే అవకాశమున్నదన్న సంకేతం. టీడీపీ-జనసేన-బీజేపీ కలిసే పోటీ చేస్తే ఈ మూడు పార్టీల ఓట్లు పరస్పరం బదిలీ అయ్యే సామర్థ్యం 2024లో స్పష్టంగా బయటపడింది. ఆ ప్రయోగం అప్పట్లో అపూర్వ విజయాన్ని ఇచ్చింది.

బ2024లో టీడీపీ 16 లోక్‌సభ స్థానాలు గెలిచింది. జనసేన పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ విజయం సాధించింది. బీజేపీ పోటీ చేసిన మూడు స్థానాల్లోనూ గెలిచింది. ఈ మూడు పార్టీల కలయికే రాష్ట్ర రాజకీయాలను పూర్తిగా తారుమారు చేసింది. అదే సమీకరణం కొనసాగితే వైసీపీకి కేవలం ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగితే సరిపోదు. ఆ వ్యతిరేకతను తనకు అనుకూలమైన ఓటుగా మార్చగల సామర్థ్యాన్ని కూడా నిరూపించుకోవాలి.

# నా బిడ్డకు మీరే పేరు పెట్టండి!

- **అభిమానుల సాయం కోరిన సమంత.**
- **మాతృత్వంపై ఆసక్తికర వ్యాఖ్యలు.**

హైదరాబాద్, మహా: సినీ నటి సమంత రూత్ ప్రభు మాతృత్వానికి సంబంధించిన విషయాలను అభిమానులతో పంచుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో మాట్లాడిన ఆమె.. బిడ్డకు పేరు పెట్టడం కష్టంగా ఉందని, ఈ విషయంలో అభిమానుల సలహాలు కావాలని కోరారు. దీంతో ఆమె అభిమానులు తమకు నచ్చిన పేర్లను సూచించేందుకు ఆసక్తి చూపుతున్నారు.బిడ్డ రాక కోసం అవసరమైన వస్తువులను ఇప్పటికే కొనుగోలు చేసినట్లు సమంత తెలిపారు. అయితే వాటిని చూసినప్పుడల్లా కొంత ఆందోళన కలుగుతోందని సరదాగా చెప్పారు. ప్రస్తుతం వాటన్నింటినీ ఓ బ్యాగ్‌లో సర్దేసి పెట్టానని, ఆ బ్యాగ్‌ను ల్యాప్‌టాప్ పెట్టుకునే స్టాండ్‌గా ఉపయోగిస్తున్నానని నవ్వుతూ వెల్లడించారు.

మాతృత్వం తన జీవితంలో కొత్త అనుభూతిని తీసుకురాబోతోందని సమంత పేర్కొన్నారు. బిడ్డకు పాలు పట్టడం, జోలపాటలు పాడి నిద్రపుచ్చడం వంటి అనుభవాలను ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. మాతృత్వం మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందన్న అభిమాని అభిప్రాయాన్ని కూడా ఆమె స్వాగతించారు.తనలో వస్తున్న మార్పులను సహజంగా స్వీకరిస్తున్నానని సమంత చెప్పారు. గర్భధారణ అనుభవం ప్రతి మహిళకు భిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన జీవితంలో కొత్త దశ ప్రారంభం కానుండటంపై ఆనందం వ్యక్తం చేశారు.అయితే బిడ్డ పేరుపై అభిమానుల సహాయం కోరడం ఈ సంభాషణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంప్రదాయ, ఆధునిక పేర్లతో అభిమానులు ఇప్పటికే తమ సూచనలు ఇవ్వడం ప్రారంభించారు. సమంత చివరకు ఏ పేరును ఎంపిక చేస్తారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



# రిటు వర్మ.. సహజ నటనతో ప్రత్యేక గుర్తింపు



తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ కథానాయిక రిటు వర్మ. సహజమైన నటన, అందం, పాత్రకు తగ్గట్టుగా తనను తాను మలుచుకునే తీరు ఆమెకు ప్రత్యేక అభిమానులను సంపాదించిపెట్టాయి. 1990 మార్చి 10న హైదరాబాద్‌లో జన్మించిన రిటు వర్మ ఇంజినీరింగ్ విద్యను అభ్యసించారు. సినిమాల్లోకి రావడానికి ముందు ఆమె షార్ట్‌ఫిల్మ్స్ ద్వారా నటనపై ఆసక్తిని పెంచుకున్నారు. ఆ తర్వాత క్రమంగా వెండితెరపై అడుగుపెట్టి తన ప్రతిభను నిరూపించుకున్నారు.2013లో విడుదలైన 'బాద్‌షా' చిత్రంలో సహాయ పాత్రతో రిటు వర్మ సినీ ప్రయాణం ప్రారంభమైంది. అదే ఏడాది 'ప్రేమ ఇష్క్ కాదల్' సినిమాలో కథానాయికగా నటించే అవకాశం దక్కింది. అయితే ఆమెకు అసలైన గుర్తింపు మాత్రం 'పెళ్లి చూపులు' సినిమాతో వచ్చింది. విజయ్ దేవరకొండకు జోడీగా నటించిన ఈ చిత్రంలో చిత్ర అనే యువతి పాత్రలో రిటు వర్మ కనిపించారు. స్వతంత్రంగా ఎదగాలని కలలు కనే యువతిగా ఆమె చూపించిన నటన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.

'పెళ్లి చూపులు' విజయం రిటు వర్మ కెరీర్‌కు కీలక మలుపుగా మారింది. ఈ సినిమాలోని పాత్రకు ఆమెకు నంది అవార్డు, ఫిల్మ్‌ఫేర్ క్రిటిక్స్ అవార్డు వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి. దీంతో తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రతిభ ఉన్న నటిగా ఆమె పేరు మరింత బలపడింది. ఆ తర్వాత కథానాయికగా మాత్రమే కాకుండా, కథకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగారు.'యేవడే సుబ్రమణ్యం', 'కేశవ' వంటి తెలుగు సినిమాల్లోనూ రిటు వర్మ తన నటనతో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా విభిన్నమైన కథలను ఎంచుకోవడం, పాత్రకు తగిన భావోద్వేగాలను సహజంగా పలికించడం ఆమె నటనలో ప్రత్యేకతగా నిలిచింది. తెలుగు సినిమాలతో పాటు తమిళ చిత్ర పరిశ్రమలోనూ ఆమెకు మంచి అవకాశాలు లభించాయి.

2020లో వచ్చిన తమిళ చిత్రం 'కన్నుమ్ కన్నుమ్ కొళ్లైయడితాల్' రిటు వర్మ కెరీర్‌లో మరో ముఖ్యమైన సినిమాగా నిలిచింది. ఈ చిత్రంలో ఆమె నటనకు మంచి స్పందన లభించింది. అనంతరం తెలుగు, తమిళ భాషల్లో వరుసగా అవకాశాలు అందుకుంటూ దక్షిణాది చిత్ర పరిశ్రమలో తన పరిధిని విస్తరించుకున్నారు.

'ఒకే ఒక జీవితం' వంటి సినిమాల్లోనూ రిటు వర్మ తన నటనలో మరో కోణాన్ని చూపించారు. ఆ తర్వాత 'మార్క్ ఆంటోనీ' చిత్రంతో తమిళ ప్రేక్షకులను మరింతగా ఆకట్టుకున్నారు. 2024లో వచ్చిన 'స్వాగ్', 2025లో వచ్చిన 'మజాకా' చిత్రాలతోనూ ఆమె తన సినీ ప్రయాణాన్ని కొనసాగించారు. వాణిజ్య చిత్రాలతో పాటు కథకు ప్రాధాన్యం ఉన్న సినిమాల్లో నటించేందుకు ఆమె ఆసక్తి చూపుతుండటం విశేషం.

ప్రస్తుతం రిటు వర్మ చేతిలో మరిన్ని ఆసక్తికరమైన ప్రాజెక్టులు ఉన్నాయి. విక్రమ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'ధృవ నక్షత్రం'పై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అలాగే 'భారతవర్ష' వంటి సినిమాలు ఆమె అభిమానుల్లో అంచనాలను పెంచుతున్నాయి. విభిన్నమైన కథలు, కొత్త తరహా పాత్రల ద్వారా మరింతగా ప్రేక్షకులకు దగ్గరవ్వాలని రిటు వర్మ ప్రయత్నిస్తున్నారు.

ఇక సినిమాలతో పాటు ఫ్యాషన్, ఫొటోషూట్లలోనూ రిటు వర్మ తన ప్రత్యేక శైలిని ప్రదర్శిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన ఓ ఫొటోషూట్ లో రాయల్ బ్లూ రంగు దుస్తుల్లో ఆమె ఎంతో ఆకర్షణీయంగా కనిపించారు. సింపుల్‌గా, ఎలిగెంట్ గా కనిపించేలా రూపొందించిన ఈ లుక్ సోషల్ మీడియాలో అభిమానుల దృష్టిని ఆకర్షించింది. కెమెరా ముందు సహజమైన హావభావాలతో కనిపించే రిటు వర్మ, ప్రతి ఫొటోషూట్ లోనూ తనదైన స్టైల్‌తో ప్రత్యేకతను చాటుకుంటున్నారు.

ఇంజినీరింగ్ చదువుకున్న యువతిగా ప్రారంభమైన ఆమె ప్రయాణం.. షార్ట్‌ఫిల్మ్స్ నుంచి వెండితెరకు, అక్కడి నుంచి తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో గుర్తింపు పొందిన నటిగా ఎదిగే వరకు సాగింది. పాత్రల ఎంపికలో వైవిధ్యాన్ని చూపిస్తూ, తన నటనా ప్రతిభను నిరంతరం మెరుగుపరుచుకుంటున్న రిటు వర్మ రాబోయే రోజుల్లో మరిన్ని మంచి పాత్రలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు.



# అనంతిక టాలెంట్‌కు ఫిదా

'వసంతాలు' సినిమాతో తనలోని నటనా ప్రతిభను ప్రేక్షకులకు పరిచయం చేస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి అనంతిక సనిల్ కుమార్. అందం, అభినయంతో పాటు క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో యువతను ఆకట్టుకుంటున్న ఈ ముద్దుగుమ్మ.. తక్కువ సమయంలోనే తెలుగు ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. తెరపై ఎంతో సహజంగా కనిపిస్తూ, తన పాత్రకు తగ్గట్టుగా భావోద్వేగాలను పలికించడంలో అనంతిక ప్రత్యేకతను చూపిస్తోంది.

ప్రస్తుతం ఆమె 'రోమాంచికం' అనే చిత్రంతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని సందీప్ రెడ్డి సమర్పిస్తున్నారు. టి. వేణుగోపాల్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా రొమాంటిక్ కామెడీ డ్రామాతో పాటు సస్పెన్స్ అంశాలను మేళవించి తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాపై యువతలో ఆసక్తి నెలకొంది. సెప్టెంబర్ 3న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో అనంతిక చురుగ్గా పాల్గొంటోంది. ఈ సందర్భంగా తన సినీ ప్రయాణం, వ్యక్తిగత ఆసక్తులు, చిన్నతనం నుంచే నేర్చుకున్న కళలు, సినిమాల్లోకి వచ్చిన విధానం వంటి పలు విషయాలను అభిమానులతో పంచుకుంది.అనంతికకు చిన్నతనం నుంచే కళలపై ఎంతో ఆసక్తి ఉండేది. కేవలం ఐదేళ్ల వయసులోనే శాస్త్రీయ నృత్యం నేర్చుకోవడం ప్రారంభించింది. సాధారణంగా నటీనటులు సినిమాల్లోకి వచ్చిన తర్వాత వివిధ కళలను నేర్చుకోవడం కనిపిస్తుంటుంది. కానీ అనంతిక మాత్రం చిన్న వయసు నుంచే నృత్యంపై దృష్టి పెట్టడం విశేషం.

భరతనాట్యం, కథకళి, కూచిపూడి, మోహినియాట్టం వంటి పలు భారతీయ శాస్త్రీయ నృత్య రూపాల్లో ఆమె శిక్షణ పొందింది. ఈ శిక్షణ ఆమెకు సినిమాల్లో ఎంతో ఉపయోగపడుతోంది. నృత్యంలో ఉన్న శరీర నియంత్రణ, ముఖ కవళికలు, హావభావాలపై అవగాహన.. నటనలోనూ ఆమెకు మంచి ప్లస్‌గా మారాయి.

అనంతిక ప్రతిభ నృత్యానికే పరిమితం కాలేదు. మార్షల్ ఆర్ట్స్‌లోనూ ఆమెకు మంచి పట్టుంది. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన ఆమె.. కేరళకు చెందిన సంప్రదాయ యుద్ధ కళ కలరిపయట్టులోనూ శిక్షణ పొందింది. దీంతో నటనతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ విషయంలోనూ ఆమె ప్రత్యేక శిక్షణ పొందినట్టవుతుంది.

ఈ తరహా శిక్షణలు సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలు చేయడంలో మాత్రమే కాకుండా.. తెరపై పాత్రను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించడంలోనూ ఉపయోగపడతాయి. భవిష్యత్తులో విభిన్నమైన పాత్రలు చేయాలనే ఆసక్తి తనకు ఉందని అనంతిక పలు సందర్భాల్లో వెల్లడించింది.

అనంతిక సనిల్ కుమార్ 2022లో 'రాజమండ్రి రోజ్ మిల్క్' సినిమాతో సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నం చేసింది.

# యువ గాయకుడి హత్యపై తీవ్ర కలకలం

హరియాణ్వీ సంగీత రంగంలో మంచి గుర్తింపు తెచ్చుకుంటున్న యువ గాయకుడు అంకిత్ బాలియాన్ హత్యకు గురికావడం తీవ్ర సంచలనంగా మారింది. ఆయన మృతితో సంగీత పరిశ్రమలో విషాదం నెలకొనగా, అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎదుగుతున్న కళాకారుడు అర్ధంతరంగా ప్రాణాలు కోల్పోవడంపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అంకిత్ బాలియాన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపినట్లు సమాచారం. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా కళాకారుల భద్రతపై మరోసారి చర్చ మొదలైంది. ముఖ్యంగా ఉత్తర భారత సంగీత పరిశ్రమలో ఈ ఘటన ఆందోళనకు కారణమైంది. ప్రతిభతో ప్రేక్షకులను అలరిస్తున్న కళాకారులపై ఇలాంటి దాడులు జరగడం ఆందోళనకరమని పలువురు పేర్కొన్నారు.

ఈ ఘటనపై ఆల్ ఇండియా సినీ వర్కర్స్ అసోసియేషన్ స్పందించింది. అంకిత్ బాలియాన్ హత్యను తీవ్రంగా ఖండించిన సంస్థ.. కేసును అత్యంత ప్రాధాన్యతతో దర్యాప్తు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. హత్యకు పాల్పడిన వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయడంతో పాటు, ఘటన వెనుక ఉన్న అసలు కారణాలను వెలుగులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేసింది.AICWA అధ్యక్షుడు సురేష్ శ్యామ్‌లాల్ గుప్తా మాట్లాడుతూ.. కళాకారులకు తగిన భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అంకిత్ హత్యకు సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు జరిపి, నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కేసును వేగంగా పూర్తి చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సినీ, సంగీత రంగాల్లో పనిచేసే కళాకారులు తమ ప్రతిభతో ప్రజలను అలరిస్తుంటారని, అలాంటి వారిపై హింసాత్మక దాడులు జరగడం బాధాకరమని అసోసియేషన్ పేర్కొంది. ఇటువంటి ఘటనలు కొత్తగా పరిశ్రమలోకి అడుగుపెట్టే ప్రతిభావంతుల్లో భయాన్ని కలిగించే అవకాశం ఉందని తెలిపింది. కళాకారులకు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.అంకిత్ బాలియాన్ కుటుంబానికి AICWA ప్రగాఢ సానుభూతి తెలిపింది. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందించడంతో పాటు, న్యాయం జరిగే వరకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చింది. దేశవ్యాప్తంగా కళాకారులు, సంగీతకారుల భద్రతకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను కోరింది.




EDITOR, PRINTER,PUBLISHER AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, PRINTED AT 19-12-458, BAIRAGIPATTEDA, TIRUPATHI - 517501, A.P., REGD NO : APTEL/2014/58382. PH NO : 6300992296, Email : mahapathrika2003@gmail.com. PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. Corporate Office : 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana, IN - 500034